క్లుప్తంగా

ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి



ఐనవోలు : వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ న్యాయవాది డాక్టర్ గోపిక రాణి ఆదివారం బీజేపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇప్పటికే 9 స్థానాలకు బీజేపీ అధిష్టానం అభ్యర్థులను ప్రకటించగా మిగిలిన ఎనిమిది స్థానాల్లో వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తాను ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని చెప్పారు. డాక్టరేట్ పొందిన ఎస్సీ మహిళగా, సీనియర్ న్యాయవాదిగా తనకు మంచి గుర్తింపు ఉన్నట్లు రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ పెద్దలకు వివరించినట్లు తెలిపారు.

బీజేపీ నాయకుల సంబురాలు



ఎల్కతుర్తి : కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ఎంపీ సీటు కేటాయించడంపై బీజేపీ నాయకులు హర్షంవ్యక్తం చేశారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బాణాసంచాలు పేల్చి సంబురాలు జరుపుకొన్నారు. మండల అధ్యక్షుడు పైడిపెల్లి పృథ్వీరాజ్, నాయకులు దొంగల కొమురయ్య, ప్రధానకార్యదర్శి సదానందం, కిషన్, కవిత, వేణు, సాయి, కర్ణాకర్, రాజేందర్, నవీన్, విజయ్ పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం ములకనూరు గ్రామానికి చెందిన పెంటమూర్తి దివాకర్‌రెడ్డి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కొలుగూరి రాజు, అశోక్‌ముఖర్జీ, రామచంద్రం, సుదర్శన్, సమ్మయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 4న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. సప్తగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, కాజీపేట సోమిడి ఫీడర్‌లోని విష్ణుపురి కాలనీ, కాజీపేట మెయిన్ రోడ్డు ప్రాంతంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'మినీ డెయిరీ ప్రాజెక్టు' అమలు చేయాలి

హన్మకొండ: సంగెం, గీసుకొండ, ఆత్మకూరు మండలాల్లో మినీ డెయిరీ ప్రాజెక్టును అమలు చేయాలని గాంధీయన్ మహాజన కాంగ్రెస్ ఇండస్ట్రీయల్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మందపెల్లి సురేష్ కోరారు. ఈమేరకు హనుమకొండ భవానీనగర్‌లోని స్వగృహంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మందపెల్లి సురేష్, సొసైటీ సభ్యులు ఆదివారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఎస్సీ కార్పొరేషన్.. 2018-2019లో మినీ డెయిరీని పైలట్ ప్రాజెక్టుగా ఒక పాలసీని ప్రకటించిందని వివరించారు. మొదటి విడతలో 10 మండలాల్లో అమలు చేస్తామని చెప్పి ఆరు మండలాలను మాత్రమే ఎంపిక చేసిందని, మిగిలిన సంగెం, గీసుకొండ, ఆత్మకూరు మండలాలతో పాటు కామారం గ్రామాన్ని రెండో విడతలో ఎంపిక చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలు పరిష్కరించాలి

న్యూశాయంపేట: సంక్షేమ హాస్టళ్లల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. హనుమకొండ బాలసముద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. సమయపాలన పాటించకుండా, మెనూప్రకారం భోజనం పెట్టకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై విచారణ జరిపించి చర్య తీసుకోవాలని సమావేశంలో వామపక్షాల విద్యార్థి సంఘాల నేతలు బి.సంతోష్, శ్రీకాంత్, నరసింహారావు, రాజేష్‌నాయక్, రంజిత్, చరణ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : పోలియో చుక్కలు వేస్తున్న రేవూరి ..



శాయంపేట : పోలియో చుక్కలు వేస్తున్న గండ్ర..



దామెర : చుక్కల మందు వేస్తున్న డాక్టర్ మహేంద్ర



కమలాపూర్‌లో జెడ్పీటీసీ కల్యాణి..



నడికూడలో..





ఐనవోలు : చుక్కల మందు వేస్తున్న తహసీల్దార్

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ఎమ్మెల్యేలు రేవూరి, గండ్ర
- జిల్లా వ్యాప్తంగా చుక్కల మందు పంపిణీ
- మిగిలినవారికి నేడు, రేపు..

పరకాల : పోలియోరహిత సమాజాన్ని నిర్మించేందుకు ఐదు సంవత్సరాల్లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చిన్నారులకు పోలియో చుక్కల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియోరహిత సమాజ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడురోజుల పాటు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అయిదేళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఏఒక్క ఇంటిని విస్మరించకుండా వైద్య బృందాలు తమకు అప్పగించిన గ్రామాలు, వార్డుల్లో ఇంటింటికీ తిరిగి పోలియోచుక్కలమందు వేయాలన్నారు. కార్యక్రమంలో సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌతమ్ చౌహాన్, ఎంపీపీ స్వర్ణలత, కౌన్సిలర్ జయమ్మ, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శాయంపేట : ఐదు సంవత్సరాలుల్లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి పోలియోరహిత సమాజాన్ని నిర్మించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని మాందారిపేటలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్న పిల్లలకు పోలియోచుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పకుండా పోలియోచుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మండలంలో ఐదేళ్లలోపు పిల్లలు 3,544 ఉండగా ఒకమొబైల్ టీం, 20 పోలియో శిబిరాలు, ఇద్దరు సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో 98శాతం పోలియోచుక్కలు వేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు స్వచ్ఛందంగా పోలియోచుక్కలు వేయించాలన్నారు. మండల వైద్యాధికారి సాయికృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల నాయకులు చిందం రవి, మారెపల్లి రవీందర్, నిమ్మల రమేష్, భిక్షపతి, తిరుపతి, రజనీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్‌పోలియో కార్యక్రమం ఆదివారం భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో విజయవంతంగా కొనసాగింది. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండల పీహెచ్‌సీ పరిధిలో కొనసాగిన పల్స్‌పోలియో 99శాతం పూర్తి అయినట్లు ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు మహ్మద్ హిక్తేదార్ హైమ్మద్, రాజశేఖర్ తెలిపారు. మొత్తం 64 పోలింగ్ కేంద్రాల్లో 200 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. కాగా ఎంపీపీలు మేకల స్వప్న, జక్కుల అనీతరమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. మిగిలిన పిల్లలకు డోర్‌టూడోర్ తిరిగి వేయాలన్నారు. జెడ్పీటీసీ వంగ రవీందర్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : పోలియోరహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ అన్నారు. మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అన్ని గ్రామాల్లో మొత్తం 4139 మంది చిన్న పిల్లలకుగాను మొదటి రోజు 4054 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మిగిలిన 85 మంది పిల్లలకు ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తామని వెల్లడించారు. 5వ తేదీ వరకు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వేలేరు : ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేయించాలని ఎంపీపీ సమ్మిరెడ్డి, జెడ్పీటీసీ చాడ సరిత సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఏర్పాటు నిర్వహించి పల్స్‌పోలియో కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హజరై చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్నపిల్లలు పోలియో మహమ్మారి బారిన పడకుండా ఉండేందుకు పోలియోచుక్కలు దోహదపడుతాయని అన్నారు. స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : పోలియోచుక్కలు జీవితానికి రక్షణగా నిలుస్తాయని ఎంపీపీ సుమలత అన్నారు. మండల కేంద్రంతో పాటు హౌజ్‌బుజుర్గు గ్రామంలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమానికి ఆమె హాజరై చిన్నారులకు చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిండు ప్రాణానికి రెండు చుక్కలు రక్షణగా నిలుస్తాయన్నారు. అంగవైకల్యం రాకుండా పోలియోచుక్కలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. డాక్టర్ స్పందన, సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐనవోలు : పోలియోరహిత సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు స్థానిక మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావు అన్నారు. మండల వ్యాప్తంగా ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియోచుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా 15 బూత్‌లు, 1 మొబైల్ టీం ద్వారా 2125 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. 93 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయగా, మిగిలిన 7 శాతం చిన్నారులకు రెండురోజుల పాటు ఇంటింటా సర్వే చేసి మిగిలిన పిల్లలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పంథిని గ్రామంలో రెవెన్యూ ప్రత్యేక సర్వే చేపడుతున్న తహసీల్దార్ విక్రమ్‌కుమార్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పల్లె డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

నడికూడ: మండల వ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. నవజాత శిశువు నుంచి మొదలుకొని 5 సంవత్సరాల్లోపు పిల్లలకు చుక్కలు వేశారు. మండల కేంద్రంలో ఏఎన్ఎం విజయలక్ష్మి పోలియో చుక్కల వేశారు. ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కమలాపూర్ : ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దామని జెడ్పీటీసీ లాండిగె కల్యాణిలక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు. కమలాపూర్, ఉప్పల్ పీహెచ్‌సీల్లో ఆదివారం ఆమె పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కమలాపూర్ పీహెచ్‌సీ పరిధిలో 33 కేంద్రాలు ఏర్పాటు చేసి 4,058 మంది చిన్నారులకు గాను 4,006 మంది చిన్నారులకు, ఉప్పల్ పీహెచ్‌సీ పరిధిలో 12 కేంద్రాలు ఏర్పాటు చేసి 1,397 మంది చిన్నారులకు గాను 1,345 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు నాగరాజు, డాక్టర్ పద్మశ్రీ, పల్లెదవాఖాన వైద్యాధికారులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దామెర: పోలియో నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి మహేంద్ర అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమాలన్నీ నిర్వహించారు. 0–5 సంవ్సరాల్లోపు గల 2252 మంది పిల్లలకు, 5 సంవత్సరాల పైబడిన 59 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. సిబ్బంది అశోక్‌బాబు, లీల, శ్రీకాంత్, భాగ్యలక్ష్మీ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ



ఎల్కతుర్తి : ముల్కనూర్‌లో..



ఆత్మకూరు : చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ



వేలేరు : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ



ధర్మసాగర్ : పోలియోచుక్కలు వేస్తున్న వైద్యాధికారి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వేలేరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



శాయంపేటలో..

- హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వేలేరు : వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఓకేచోట కలిసి ఏడోతరగతి వరకు చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం వివిధ పాఠశాలలకు వెళ్లారు. చదువు పూర్తయ్యాక కొందరు ఉద్యోగాల్లో, మరికొందరు రాజకీయ, వ్యాపారం, వ్యవసాయం ఇతర రంగాల్లో స్థిరపడ్డారు. మండలంలోని మల్లికుదుర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో 1976–77లో ఏడోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. దాదాపు 47 సంవత్సరాల తరువాత ఒకే వేదిక వద్ద కలుసుకున్న స్నేహితులు.. ఆత్మీయంగా పలకరించుకుంటూ అప్పటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సమ్మేళనానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై తోటి స్నేహితులతో సరదాగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీర్వాదంతోనే ఉన్నతస్థాయిలో ఉన్నామని అన్నారు. గురువులకు, తోటి మిత్రులకు జ్ఞాపికలు అందించి శాలువాలతో సన్మానించారు.

శాయంపేట : నేరేడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006–07లో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో చదువుకునే రోజుల మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సర్వేశం, సత్యనారాయణ, పాషా, లక్ష్మీ, నర్సయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, డేనియల్‌ను పూలమాలలు, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. పూర్వవిద్యార్థులు దిలీప్, వేణు, రాజ్‌కుమార్, హుస్సేన్, సంతోష్, మధు, శ్రావణ్ పాల్గొన్నారు.

నీటిఎద్దడి తలెత్తకుండా చూడాలి




సిబ్బందికి సూచనలిస్తున్న శ్రీనివాసరావు

ఆత్మకూరు : ఎండాకాలం దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్య తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ వి.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం గుడెప్పాడ్‌లో గ్రామపంచాయతీ సిబ్బందితో ఆయన మాట్లాడి పలు సూచనలు చేశారు. స్థానిక అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. నీటి సమస్య గ్రామాల్లో సందర్శించి సమస్యను త్వరగా పరిశీలించాలన్నారు. గ్రామస్తులు కూడా నీటిని వృధా చేయకుండా అవసరం మేరకే వినియోగించుకోవాలని సూచించారు. నీటి సమస్య అధికంగా ఉంటే సమస్య పరిష్కారానికి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తల్తెకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ చంద్రు, ఏఈ సతీష్, పంచాయతీ సెక్రెటరీ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏ వెంటనే ప్రకటించాలి

- రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తం

హన్మకొండ అర్బన్: నాలుగు పెండింగ్ డీఏలను ఎన్నికల కోడ్ రాకముందే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.పురుషోత్తం డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర పెన్షనర్స్ జేఏసీ పక్షాన పీఆర్‌సీ కమిషనర్ శివశంకర్ సమర్పించిన ప్రతిపాదనలను సభ్యులకు పురుషోత్తం వివరించారు. నూతన పీఆర్‌సీలో 40శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని, 5శాతం నుంచి 20శాతం వరకు మధ్యంతర భృతి ఇవ్వాలని, కమ్యూటేషన్ తిరిగి చెల్లింపు పరిధిని 15నుంచి 12 ఏళ్లకు తగ్గించాలని, పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరినట్లు తెలిపారు. కాగా, రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా 5ఏళ్ల తరువాత ఒకటవ తేదీన ఉద్యోగులు, పెన్షనర్లకు వేతనాలు అందించడంపై సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు జి.వీరస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కె.సమ్మారెడ్డి, కె.రమేష్, సింగారెడ్డి, సూర్యప్రకాశ్, రాజిరెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న బీజేపీ : సీపీఐ

న్యూశాయంపేట: సిద్ధాంతం, క్రమశిక్షణ గల పార్టీ అని, హిందువుల పరిరక్షణే తమ ధ్యేయమని చెప్పుకునే బీజేపీ.. ఫిరాయింపులను ప్రోత్సహించడమే ధ్యేయంగా పెట్టుకుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు విమర్శించారు. హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో రెండు రోజులపాటు జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అధ్యక్షతన ప్రారంభమైన సమావేశంలో శ్రీనివాస్‌రావుతో పాటు, బీకేఎంయూ జాతీయ కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీకేఎంయూ పతాకాన్ని సీనియర్ నాయకుడు మోతే లింగారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ అప్రజాస్వామికంగా ఇతర పార్టీ నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటున్న బీజేపీకి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. వామపక్ష, ప్రజాస్వామ్యవాదులంతా ఏకమై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, ఎల్లేశ్, వెంకటేశ్వర్లు, సృజన్, వెంకన్న, తిరుపతి, లక్ష్మణ్, ఎం.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఓటు బ్యాంకుగా మారొద్దు

హన్మకొండ: మహిళలు ఓటు బ్యాంకుగా మారొద్దని, తమ హక్కుల సాధనకు పోరాడుదామనే నినాదంతో ఈ సంవత్సరం చైతన్య మహిళా సంఘం ముందుకు సాగుతోందని సంఘం జిల్లా కన్వీనర్ జె.కళ అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మా భూమి సంధ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కళ మాట్లాడుతూ పేదరికం, పితృస్వామ్య ఆధిపత్యంతో మహిళలు ఆర్థిక స్వేచ్ఛలో చాలా వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో దళిత, బహుజనులు మరింత అట్టడుగున ఉన్నారని చెప్పారు. స్వాతంత్య్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మహిళల పరిస్థితి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చాలా వెనుకబడి ఉందని వాపోయారు.

కష్టపడే కార్యకర్తకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల: కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్న లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాల కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమావేశమయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ తీసుకురావడానికి ప్రతి కార్యకర్త వార్డు, బూత్ స్థాయిలో కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎంపీపీ టి.స్వర్ణలత, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామర మండలాల అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, బుర్ర దేవేందర్‌గౌడ్, కమలాపురం రమేష్, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మస్నెం ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

జీరో బిల్లుల అందజేత

పరకాల : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని వినియోగదారులకు జీరోబిల్లు అందించారు. వినియోగదారులను మీకు సంతోషమేనా అని ఎమ్మెల్యే అడుగగా 'చాలా సంతోషంగా ఉంది సార్' అని అంటూ వారు బదులిచ్చారు. పరకాల ఎంపీపీ టి.స్వర్ణలత, డీఈఈ సామ్యానాయక్, ఏడీఈ జే.దేవేందర్, పరకాల ఏఈ జి.సత్యనారాయణ, దామెర ఏఈ రమేష్, ఆత్మకూరు ఏఈ రవికుమార్, నడికూడ ఏఈ విశ్వప్రసాద్, ఎస్ఏఓ నవీన్‌కుమార్, ఏఏఓ శ్రీనివాస్, పరకాల లైన్‌ఇన్స్‌పెక్టర్స్‌తో పాటు లైన్‌మెన్లు, జేఎల్ఎంలు, స్పాట్ బిల్లర్లు, ఈపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

'గృహజ్యోతి' ని వినియోగించుకోవాలి



శాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంతో వినియోగదారుల కళ్లలో వెలుగులు కనిపిస్తున్నాయని విద్యుత్‌శాఖ ఏఈ రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గృహజ్యోతి ఉచిత కరెంట్ జీరో బిల్లును వినియోగదారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు మంచి అవకాశం కల్పించిందన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పెండింగ్ బిల్లులు ఉన్నవారు విద్యుత్‌శాఖ అధికారులకు సంప్రదించాలని కోరారు. లైన్‌మెన్ సంతోష్, జేఎల్ఎం విష్ణు, సిబ్బంది చిరంజీవి, అరుణ్ పాల్గొన్నారు.

8న ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం

వరంగల్ చౌరస్తా: ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన హనుమకొండ హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు వరంగల్ స్టేషన్ రోడ్డులోని గ్రాండ్ గాయత్రి హోటల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా పలువురు వక్తలు పాల్గొంటారని చెప్పారు. గంగాధర శాస్త్రి, రాధా మనోహర్‌దాస్ ప్రవచనం ఉంటుందని అన్నారు. సప్త హారతి, పేరిని శివతాండవం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు, గాయకులు వందేమాతరం శ్రీనివాస్, చరణ్, అర్జున్, సినీ, జానపద కళాకారుల రానున్నారని తెలిపారు. భక్తులు సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.